# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 28 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 345 | పేజీలు 06 | వెల : 6/-


## ఎన్నో పదవులను త్యాగం చేసిన చరిత్ర మనది..



### సీఎం పదవి అనేది పెద్ద విషయం కాదు : కేసీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ సాధన అనే మహోన్నత లక్ష్యాన్ని సాధించిన.. అంతటి ఉదాత్తమైన లక్ష్యం కోసం ఎన్నో పదవులను త్యాగం చేసిన చరిత్ర మనది. తెలంగాణ సాధించిన ఘనత కన్నా నాకు సీఎం పదవి అనేది పెద్ద విషయం కాదు అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పునరుద్ఘటించారు. తనను కలిసేందుకు ఎర్రవెల్లి నివాసానికి వందలాదిగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. "తెలంగాణ సాధించేనాటికి మనది సమైక్యపాలనలో దిక్కు మొక్కు లేని పరిస్థితి. సాగునీరు తాగునీరు కరెంటు వంటి అనేక కీలక వసతులను కల్పించుకున్నాం. తీర్చిదిద్దుకున్నాం. పదేండ్ల అనతికాలంలోనే తెలంగాణలో అద్భుతమైన ప్రగతిని సాధించుకున్నాం. ఇటువంటి కీలక సమయంలో వచ్చిన ఎన్నికల్లో ప్రజలు ఊహించని తీర్పునిచ్చారు. కొన్ని కొన్ని సార్లు ఇట్లాంటి తమాషాలు జరుగుతుంటాయని చరిత్రలోకి వెళితే అర్థమౌద్ది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అలవిగాని హామీలను నమ్మి ప్రజలు అనూహ్యంగా మోసపోయారు. "పాలిచ్చే బర్రెను వొదిలి దున్నపోతును తెచ్చుకున్నట్టు అయింది" అని పల్లెల్లో ప్రజలు బాధపడుతున్నారు" అని కేసీఆర్ వివరించారు.

#### తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో దారి తప్పింది..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిన అనేక పథకాలు తమకు అందట్లేవని ప్రజలు ఆందోళన చెందుతున్నారని కేసీఆర్ అన్నారు. సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, రైతు బంధు అందట్లేవన్నారు. తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరా సరిగా లేదన్నారు. ఇవన్నీ ప్రజల మనసుల్లో రికార్డ్ అవుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కష్టపడి దరికి తెచ్చిన తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో దారి తప్పిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## విజన్ 2050 - తెలంగాణ సర్కార్ మాస్టర్ ప్లాన్

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ : తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి విజన్ 2050 పేరుతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నట్టు వెల్లడించారు. గురువారం ఢిల్లిలోని ఆయన అధికారిక నివాసం 23, తుగ్లక్ రోడ్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన, అనంతరం తెలుగు మీడియా ప్రతినిధులతో 3 గంటలకు పైగా సుదీర్ఘంగా ముచ్చటించారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో తన ఆలోచనలు, ప్రణాళికలను పంచుకున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై ఏమాత్రం రాజీ పడకుండా కఠినంగా వ్యవహరిస్తున్నానని తెలిపారు. ఈ క్రమంలో అవినీతికి, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులను సర్వీసు నుంచి తొలగించడానికి కూడా వెనుకాడడం లేదని చెబుతూ కొన్ని ఉదంతాలను ఉదహరించారు. గత పదేళ్ల కాలంలో అనేక వ్యవస్థలు కూలిపోయాయని, వాటి పునర్నిర్మాణమే తొలి ప్రాధాన్యంగా తాను అడుగులు వేస్తున్నానని రేవంత్ రెడ్డి తెలిపారు. వ్యవస్థల పునర్నిర్మాణంతో పాటు రాష్ట్రాభివృద్ధి కోసం సమర్థత, నిబద్ధత, అంకితభావం కలిగిన అధికారులను జల్లెడ పట్టి వెతికానని చెప్పారు. మొత్తం అధికారులను మూడు కేటగిరీలుగా వర్గీకరించానని, జనాన్ని పీడించుకు తినడమే పనిగా పెట్టుకుని బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడే అధికారులను సీకేటగిరీలో చేర్చి, వారికి అవినీతికి ఆస్కారం లేని లూప్ లైన్ విభాగాల్లో బాధ్యతలను అప్పగించినట్టు చెప్పారు. మరికొందరు "ఇస్తే తీసుకుందాం" అనుకునే రకం అధికారులను బీకేటగిరీలో చేర్చి అందుకు తగిన విభాగాల బాధ్యతలు అప్పగించినట్టు చెప్పారు. ఇక అంకిత భావంతో పని చేసే సమర్థులైన అధికారులకు కీలక విభాగాల బాధ్యతల్ని అప్పగించినట్టు వెల్లడించారు.



#### రాజధాని మాస్టర్ ప్లాన్

హైదరాబాద్ నగరాన్ని అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ప్రాంతాలుగా సరిహద్దులు నిర్ణయించి వాటి అభివృద్ధికి తగిన ప్రణాళికలతో ముందు కెళ్తానని సీఎం రేవంత్ చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి వైపు ఉన్న నగరమంతా అర్బన్ ప్రాంతంగా గుర్తించి, ఆదాయ వనరు లు సమానంగా పంచుతూ హైదరాబాద్, సికింద్రాబాద్ కమిషనరేట్లుగా మార్చునున్నట్టు తెలిపారు. పుర పాలక వ్యవస్థ, పోలీస్ వ్యవస్థతో పాటు నగరానికి సంబంధించిన అన్ని విభాగాలను ఇంటిగ్రేట్ చేస్తూ పూర్తి సమన్వయంతో పనిచేసేలా వ్యవస్థల్లో మార్పులు చేర్పులు చేయనున్నట్టు వెల్లడించారు. మున్సిపల్ కార్పొరేషన్ బౌండరీకి తగ్గట్టే పోలీస్ కమిషనరేట్ సరిహద్దులు నిర్ణయిస్తూ.. ప్రతి స్థాయిలోనూ అధికారులు సమన్వయంతో పనిచేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అలాగే డిజాస్టర్ మేనేజ్మెంట్ పరిధిలోకి ట్రాఫిక్, డ్రైనేజీ సహా అత్యవసర సేవల విభాగాలను ఇంటిగ్రేట్ చేయనున్నట్టు వెల్లడించారు. అందుకే ఐజీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌కు డిజాస్టర్ మేనేజ్మెంట్ బాధ్యతల్ని, ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి జీహెచ్ఎంసీ సహా నగరంలో కీలక విభాగాల బాధ్యతల్ని అప్పగించినట్టు చెప్పారు. ఇకపై హైదరాబాద్, సికింద్రాబాద్ జంట మున్సిపల్ కార్పొరేషన్లు, పోలీస్ కమిషనరేట్లు మాత్రమే ఉంటాయని అన్నారు. జంట నగరాల్లో అండర్ పాస్‌లు, ఫ్లై ఓవర్ల నిర్మాణంతో ట్రాఫిక్ ఆటంకాలు లేకుండా చూస్తామన్నారు. ఔటర్‌రింగ్ రోడ్డుకు రీజనల్ రింగ్ రోడ్డుకు మధ్య భాగాన్ని సెమీ అర్బన్ ప్రాంతంగా వర్గీకరించి, వివిధ పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య ఎక్కడికక్కడ రేడియల్ రోడ్లను కూడా నిర్మించి కనెక్టివిటీ మరింత పెంచనున్నట్టు వెల్లడించారు.

మిగతా 6లో..

## సీతారామ పంప్‌హౌస్ ట్రయల్ రన్ సక్సెస్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం బీ.జీ. కొత్తూరు వద్ద బుధవారం అర్ధరాత్రి సీతారామ ప్రాజెక్టు మొదటి లిఫ్ట్ ట్రయల్ రన్ ను ఇరిగేషన్ అధికారులు నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పరిశీలించారు. గోదావరి జలాలు పరవళ్ళు తొక్కుతుండటంతో ఆయన ఒక్కసారిగా పరవశించిపోయారు. ఆనందంతో భూమాతకు సమస్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయ ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేయాలన్న తన కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడం తన జీవిత ఆశయమని గతంలో ఎన్నోసార్లు చెప్పానని గుర్తు చేశారు. ఆగస్టు 15 కల్లా ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు ఇవ్వడమే తన చిరకాల కోరిక అన్నారు. గోదావరి జిల్లాల మాదిరిగా ఖమ్మం జిల్లాలో సాగు ఇవ్వాలన్నది తన లక్ష్యమని చెప్పారు. సీతారామ ప్రాజెక్ట్‌కు భూమి ఇచ్చిన వారికి పాదాభివందనాలు తెలిపారు. ఈ వర్షాకాలంలోనే లక్షన్నర ఎకరాలకు సాగునీరు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. వైరా రిజర్వాయర్‌కు అనుసంధానం చేయాలని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో సుమారు 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## 2 లక్షల రుణమాఫీ చేసి చూపిస్తాం



### ఆగస్టు కాదు అంతకన్నా ముందే చేసి చూపిస్తాం..

### రైతు రుణమాఫీని ఎవరూ ఆపలేరు

### త్వరలో శుభవార్త వింటారు

### ప్రణాళికా బద్ధంగా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

### త్వరలో సీతారామ ప్రాజెక్టు నుంచి నీళ్లు పారిస్తం

### డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు డబ్బులు ఇవ్వదు ఇవ్వదు అని ప్రచారం చేశారు, మేము ఒకేసారి 7,500 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశాం.. ఇప్పుడు రైతు రుణమాఫీ చేయరు.. చేయరు ..అని ప్రచారం చేస్తున్నారు.. ఇది ఇందిరమ్మ ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని చేసి చూపిస్తామని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం కొత్తగూడెం పట్టణంలో తాగునీరు, రహదారులకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్ని రకాల ఆటంకాలు ఉన్నా.. రెండు లక్షల రైతు రుణమాఫీ అమలు చేసి చూపిస్తామని, ఆగస్టు కాదు అంతకన్నా ముందే చేసి చూపిస్తాం, ఈ కార్యక్రమాన్ని ఎవరు ఆపలేరని ఆయన అన్నారు. ఇక రైతు భరోసా విషయానికొస్తే ఎవరికి ఇవ్వాలి, ఎలా పంపిణీ చేయాలి అన్నది ప్రజల నుంచి అభిప్రాయం సేకరించి, విధి విధానాలు రూపొందించి, అసెంబ్లీలో చర్చకు పెట్టి చట్టం చేసి కచ్చితంగా రైతు భరోసా ఈ రాష్ట్ర రైతులకు అందజేస్తామన్నారు. ప్రజల సొమ్ము నిరుపయోగం కాకుండా, ప్రజల డబ్బుకు జవాబుదారీగా ఉంటామన్నారు. గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన నాయకులు ఖజానాను దోపిడీ చేశారు, ఎవరికి పడితే వారికి పంచారు.. 7 లక్షల కోట్ల అప్పు చేసి పారిపోయారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం మాత్రం రూపాయి రూపాయి పోగు చేసి అర్థవంతంగా ప్రభుత్వ నిధులను ఖర్చు చేస్తుందన్నారు. సంపదను సృష్టిస్తాం.. ఆ సంపదను రాష్ట్ర ప్రజలకు పంచుతామని ధీమా వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పేరుతో రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి గత పదేళ్ళు పాలించిన వారు 42వేల కోట్లు అప్పు తెచ్చారు, అయినా ఇంటింటికి తాగునీరు రాని దుస్థితి నెలకొందని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. కొత్తగూడెం పట్టణంలో తాగునీటి సరఫరాకు 150 కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం వచ్చిందని, నల్గొండ జిల్లాలోని ఆలేరు నియోజకవర్గానికి 150కోట్లతో తాగునీరు అందించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. కొత్తగూడెం, పాల్వంచ రెండు పట్టణాలను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు అవకాశం ఉంటే తప్పకుండా మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం పట్టణానికి ఒకటే దారి ఉంది.. ట్రాఫిక్ జామ్ అయితే ఇబ్బందులు ఏర్పడతాయి ఈ సమస్య పరిష్కారానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి గానూ స్థల సేకరణ కూడా పూర్తయిందని తెలిపారు. ఆర్ఓబీ నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిధులు మంజూరు చేశారని, రాష్ట్రవ్యాప్తంగా ఆర్వోబీల నిర్మాణానికి రోడ్లు భవనాల శాఖ మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. కావలసినంత స్థలం,

మిగతా 6లో..



## నిరుద్యోగులకు మద్దతుగా కదం తొక్కుతాం..

### బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలోని నిరుద్యోగులకు మద్దతుగా ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ కదం తొక్కుతుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసిందని, ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ నందినగర్‌లోని తన నివాసంలో నిరుద్యోగులతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలను నిరుద్యోగులు కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు. గ్రూప్-1, 2తో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. నిరుద్యోగులతో సమావేశం ముగిసిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలిచ్చినా అమలు చేయడం లేదని నిరుద్యోగులు చెప్పారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసింది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయి. గ్రూప్-2లో రెండు వేల ఉద్యోగాలు పెంచుతామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇంతవరకు ఒక్క ఉద్యోగం కూడా పెంచలేదు. మెగా డీఎస్సీ అని చెప్పి దగా డీఎస్సీ చేశారు. తెలంగాణ యువత తరపున కాంగ్రెస్‌ను ప్రశ్నిస్తున్నాం. గ్రూప్-2, 3 పోస్టులను పెంచుతామని చెప్పి తప్పించుకున్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు. ఆ క్యాలెండర్ ప్రకారం ఇప్పటికే పది నోటిఫికేషన్లు ఇవ్వాల్సి ఉండే.. ఇవ్వలేదు అని కేటీఆర్ మండిపడ్డారు. గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో భాగంగా మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలని విపక్షంలో ఉన్నప్పుడు భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

మిగతా 6లో..




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
28-06-2024




## ప్రజల పక్షపాతి, హేతువాది బొజ్జా తారకం సమాజానికి స్ఫూర్తి కావాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రజల పక్షపాతి, హేతువాది బొజ్జా తారకం నేటి సమాజానికి స్ఫూర్తి కావాలని సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, మాల మహానాడు నగర అధ్యక్షులు దాన్ రాజ్ లు అన్నారు. బొజ్జా తారకం 85వ జయంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలో శ్రామిక విజ్ఞాన కేంద్రం వద్ద జయంతి సభ తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్, మాల మహానాడు, బుద్దిష్ట్ సొసైటి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బొజ్జా తారకం దళితుల పట్ల వివక్షత రెండు గ్లాసుల నీళ్ల పద్ధతికి వ్యతిరేకంగా అనేక గ్రామాలు తిరిగి ఉద్యమాలు చేశాడని, జిల్లాలో అంబేద్కర్ యువజన సంఘాల నిర్మాణం, హక్కుల ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని నాయకుడిగా మంచి రచయితగా జిల్లాలో పేరు పొందాడని, బీడీ కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని,నేడు దేశంలో రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్రలు జరుగుతున్నాయని చెప్పారు. పబ్లిక్ సెక్టార్ మొత్తం ప్రైవేట్ చేస్తున్నారని, రిజర్వేషన్స్ కాపాడుకోవడానికి బొజ్జా తారకం ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంపల్లి ఎల్లయ్య, ఎడ్ల నాగరాజ్, బట్టి గంగాధర్, పద్మ రావు, రామ్ మోహన్, సూర్య శివాజీ, బంగారు సాయిలు, కాజా మొయినుద్దీన్, నాగయ్య, భూమన్న, సిర్ప లింగం, శివ కుమార్, జన్నారపు రాజేశ్వర్, రాజు, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి చక్ర అవార్డుల ప్రధాన మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డ్స్ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్లు, డ్రైవర్లకు అభినందన పత్రాలు అందజేశారు. లక్షే లక్ష్యం చాలెంజ్ లో భాగంగా ఎస్సే రైటింగ్ కాంపిటేషన్ నిర్వహించారు. పోటీలలో విజేతలుగా గెలుపొందిన వారికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీ ఆర్టీసీ బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్‌గా గైని గంగారం బాధ్యతల స్వీకరణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నీటిపారుదల శాఖ నిజామాబాద్ సర్కిల్ ఎస్ఈ కార్యాలయ సూపరింటెండెంట్ గా గైని గంగారం గురువారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు డిఈఈ భీమ్యా నాయక్ ను కలిసి ఆయన జాయినింగ్ లెటర్ అందించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో రాజకీయ జెఏసి జిల్లా కన్వీనర్ గా,టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడిగా గైని ´ంగారం చేసిన కృషి ఉద్యమ కారులకు అందరికి తెలిసిందే. ఎస్సారెస్పీ సర్కిల్ పోచంపాడ్ కార్యాలయం నుంచి వచ్చి ఆయన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలురు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ స్పీకర్ పోచారంని మర్యాదపూర్వకంగా కలిసిన పిసిసి డెలికేట్ డాక్టర్ కూనిపూర్ రాజారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీమంత్రి, మాజీస్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని, డిసిసిబి మాజీ ఛైర్మన్ భాస్కర్ రెడ్డి లను గురువారం మర్యాద పూర్వకంగా హైదరాబాద్ లో కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి ఆయన వెంట,మాసాని అశోక్ రెడ్డి, తిప్పారం వెంకట్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మహమ్మద్ భారీ, గజ్జెల సాయిలు, కాంతారావు, అరుణ్రెడ్డి, మాధస్థ సాయిలు, మల్లయ్య, ఎల్లారెడ్డి, భానుచందర్, గోవూరిఅనిల్, సాయికుమార్, అన్నంసాయిలు, విట్టల్, బుద్దేసంజీవ్, సాగర్,నరేష్ , తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నదే లక్ష్యం

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

### ధన్పాల్ లక్ష్మీ భాయ్, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత పుస్తకాల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ అర్బన్ పరిధిలో పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్య సదుపాయం ఉచితంగా అందించాలన్నదే తన లక్ష్యం అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నిజామాబాద్ నగరంలోని కోటగల్లి శంకర్ భవన్ ప్రభుత్వ పాఠశాల, దుబ్బ హై స్కూల్ లలో ధన్పాల్ లక్ష్మీ భాయ్, విఠల్ గుప్తా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా ఆయన ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి తదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధన్పాల్ మాట్లాడుతు ఇందూర్ నగరంలో ఉన్న అన్ని ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలకు తన ట్రస్ట్ ద్వారా ఉచితంగా పుస్తకాలు అందజేస్తామన్నారు. అయితే గత 20 ఏళ్లుగా తన ట్రస్ట్ అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అర్బన్ లో నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నదే తన లక్ష్యం అని, ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ స్కూల్స్ తో పోటీ పడుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత శిఖిరాలు అధిరోహించిన వారు ఎంతో మంది ఉన్నారని ఆయన అన్నారు. భారత దేశ ప్రధాని నరేంద్రమోదీ, సత్య నాదెండ్ల, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇలా ఎందరో ఉన్నత శిఖిరాలు అధిరోహించిన మహనుభావులను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్య ఒక్కటే మనిషి తలరాతను మారుస్తుందని, చిన్నప్పటి నుంచే ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని గొప్ప స్థాయికి వెళ్లి కన్న తల్లితండ్రులకు, ఇందూర్ గడ్డకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఇందూర్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, విద్యరంగా సమస్యలను తప్పకుండ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇస్తూ తన ట్రస్ట్ ధ్వరా దుబ్బ హై స్కూల్ లో విద్యార్థులకు బెంచీలు, ఫార్నీచర్ మరమత్ చేయించి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, ఎంఈఓ రామారావు, స్థానిక కార్పొరేటర్ బంటు వైష్ణవి, రాము, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాంచందర్ గైక్వాడ్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వసుదేవరావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ కన్వీనర్ వీణ రాణి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, టి పి టి ఎఫ్ ప్రెసిడెంట్ సురేష్, కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు, డివిజన్ నాయకులు, స్థానిక ప్రజలు, ఉపాధ్యాయులు, దుబ్బ ప్రభుత్వ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్, స్థానిక కార్పొరేటర్లు పంచారెడ్డి ప్రవళిక, ఎర్రం సుధీర్, మాయవార్ రాజు, మాజీ కార్పొరేటర్ మాయవర్ సాయిరాం, సీనియర్ నాయకులు బద్దంకిషన్, మండల అధ్యక్షుడు గడ్డం రాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నీట్, ఎన్టిఏ పరీక్షల నిర్వహణ బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలి

### విద్యా పరిరక్షణ కమిటీ డిమాండ్, ధర్నా చౌక్ లో నిరసన ప్రదర్శన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నీట్, ఎన్ టి ఏ పరీక్షల నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిటిఎఫ్ రాష్ట్ర నాయకుడు పి. శాంతన్ విద్యా పరిరక్షణ కమిటీ తరఫున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో పరీక్ష వ్యవస్థ అనేది మూల స్తంభం అని, అది విశ్వసనీయతను కోల్పోతే ఉన్నత విద్యా వ్యవస్థ కుప్పకూలుతుందన్నారు. నీట్ పరీక్ష ఇప్పుడు విశ్వసనీయతను కోల్పోయిందని, 23 లక్షల మంది విద్యార్థులు ఏళ్ల తరబడి కష్టపడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని నీట్ పరీక్షకు తయారయ్యారు కానీ వారి కష్టం బూడిదలో పోసిన పన్నీరు లాగా అయిపోయిందన్నారు. పేపర్లు లీక్ చేసి అమ్ముకున్నారని, జవాబులు రాయడం దాదాపు 50 వేల మంది విద్యార్థులకు ఎన్టీఏ అధికారం మార్కులు ఇచ్చారన్నారు. ఫలితంగా ఎన్నడూ లేని విధంగా 67 మంది విద్యార్థులకు మొదటి ర్యాంకు వచ్చిందని, ఇన్ని తీవ్రమైన అవకతవకలు జరిగినాయి కాబట్టి నీటి పరీక్షలు రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఇకనుంచి పై పరీక్షల నిర్మాణ బాధ్యతలను రాష్ట్రాలకు అప్పజెప్పాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. జాతీయ విద్యా విధానం లోప భూయిష్టంగా ఉన్నందున నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి సమూలంగా విద్యా విధానాన్ని మార్పు చేసి అమలు చేయాలని నిజామాబాద్ జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో డిటిఎఫ్ నుంచి పి. బాలయ్య, ఓమాజీ, కిషన్, పెంటన్న, జనార్ధన్, టిపిటిఎఫ్ నాయకులు చల్ల సత్యనారాయణ, అరబింద్, అడ్వకేట్ ఆశ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యానికి హాజరైన నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామ జామే మస్జిద్ సదర్ సాబ్ సయ్యద్ హకీమ్ అన్న సయ్యద్ ఇబ్రహీం కుతురు వివాహం బాన్సువాడ పట్టణంలోని అప్నా ఏ 1ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్. కె శ్రీనివాస్ రెడ్డి, మాజి మార్కెట్ కమిటీ చైర్మెన్. నెర్రె నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి. రాజేశ్వర్ గౌడ్, బోర్లం రెడ్డి సంఘం అధ్యక్షులు. పెద్ద పట్లోళ్ల పర్వా రెడ్డి, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు. సయ్యద్ జలీల్,సొసైటీ డైరెక్టర్. మన్నే రమేష్, మాజి ఉపసర్పంచ్. ముమ్మాయి కాశీరాం, మాజి వార్డు సభ్యులు. మన్నే నాగభూషణం,పుజం జీవన్,మండల సోషల్ మీడియా ఉపాధ్యక్షులు.సయ్యద్ మెహరాజ్,నాయకులు. యండి. అహ్మద్,అల్తామస్,అంజయ్య,అహ్మద్,ఇమ్రాన్, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## పోచారం నాయకత్వంలో పనిచేయడానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సిద్ధం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం చందూర్ మండల కేంద్రం లో పోచారం శ్రీనివాస్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ లోకి స్వాగతిస్తూ వారి నాయకత్వం లో పని చేయడానికి ప్రతి ఒక కార్యకర్త సిద్ధం గా వున్నట్లు చందూర్ మండల జెడ్పీటీసీ, నిజామాబాద్ జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్ అంబర్ సింగ్ గురువారం తెలిపారు, బాన్సువాడ నియోజకవర్గం పోచారం ఆధ్వర్యంలో ఇంకా అభివృద్ధి పథంలో నడుస్తుందని, గత 30 సంవత్సరాలుగా బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో లో నడిపించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు పోతరాజు శ్రీనివాస్, చందూర్ విలేజ్ అధ్యక్షులు గుర్ల మల్లయ్య, మండల సెక్రటరీ చింత సంజీవ్, లాక్మాపూర్ విలేజ్ అధ్యక్షులు వడ్ల రాజు, కారేగాం అధ్యక్షులు వసంత్ రావు, మేడిపల్లి అధ్యక్షులు జ్యోతిరాం తోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## విద్యా హక్కు చట్టంను అమలు చేయాలి



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పోట్టిగిని శంకర్

టైమ్స్ ఆఫ్ వార్త- బిక్కనూర్

బిక్కనూరు మండల కేంద్రంలోముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 25% సీట్లు ఇవ్వకుండా చట్టాన్ని నీరుకర్చుతున్నాయని,రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత విద్యా సంవత్సరం నుండే 25% సీట్లు ఇచ్చే విధంగా ప్రైవేట్ పాఠశాలలకు ఆదేశాలు జారీ చేసి బలహీన వర్గాల పిల్లలకు అడ్మిషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం,అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వం రూపొందించిన సిలబస్ పుస్తకాల ద్వారానే బోధన సాగించాలంటూ గతంలో ప్రభుత్వం జీవో నెంబర్ 1ద్వారా ఉత్తర్వులు కూడా ఇచ్చింది,అయినా ప్రభుత్వం నిబంధనలు పాటించకుండా ప్రైవేటు యజమాన్యం ఢిల్లీ బెంగళూరు ప్రైవేట్ పబ్లిషర్స్ వారితో ఒప్పందం కుదుర్చుకొని పుస్తకాలను విద్యార్థులకు అధిక ఫీజులకు అంటగడుతున్నాయి,మరియు పుస్తకాలు,అడ్మిషన్ ఫీజు యూనిఫామ్ ,నోట్ బుక్స్ ఇతర స్టేషనరీ మరియు డొనేషన్ల పేరుతో ప్రైవేటు పాఠశాలలు ఎమ్మార్పీ రేట్ల కంటే అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల కష్టాన్ని దోచుకొని సొమ్ము చేసుకుంటున్నాయని,ఇందుకు విద్యాశాఖ అధికారులు కూడా పరోక్షంగా సహకరిస్తూ ప్రైవేట్ పాఠశాలలకు చోద్యం చేస్తున్నారని,ఫీజుల నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం జీవో91ను విడుదల చేసిన,జీవో నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలల రికగ్నేషన్ ను రద్దు చేయాలని, అదేవిధంగా జిల్లా కలెక్టర్ గారు సంబంధిత విద్యాశాఖ అధికారులతో మరియు ప్రైవేట్ పాఠశాల యజమాన్యంతో సమావేశం నిర్వహించి అధిక ఫీజులు కట్టడి చేసే విధంగా, ప్రైవేట్ పాఠశాలలకు తగు ఆదేశాలు ఇవ్వాలని,ప్రభుత్వ నిభందనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మనవి చేస్తున్నాం. అదేవిధంగా ఫీట్ నేస్ లేని బస్సులు,కాలం చెల్లిన బస్సులు ప్రైవేటు యజమాన్యం నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాడుతున్నాయని సరైనటువంటి ఫీట్ నెస్ మరియు పర్మిషన్ లేని బస్సులను సీజ్ చేయాలని జిల్లా రవాణా శాఖ అధికారులకు తెలియజేస్తున్నాం. విద్యారంగ సమస్యలు పరిష్కారం కానిచో %వీ=ూా-ూ% ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈయొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లాగౌరవ అధ్యక్షులు చెప్పాలా నాగభూషణం జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ జిల్లా అధ్యక్షులు నడుపుల రామస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర నారాయణ, మండల అధ్యక్షులు బసవరాజు సాయయ్య, మండల నాయకులు తదితరు పాల్గొన్నారు

## బోధన్ పట్టణంలో భారీ చోరీ...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





బోధన్ పట్టణంలోని ఓ ఇంట్లో ఎవరూ లేని సమేక్కులో భారీ చోరీ చోటు చేసుకుంది. పట్టణంలోని ఆచన్ పల్లిలో తాళం వేసిన ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. బీరువా తాళం పగులగొట్టి అందులో ఉన్న బంగారం, వెండి ఆభరణాలు దోచుకెళ్లారు. భాదితుల ఫిర్యాదు మేరకు సీఐ వీరయ్య చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. ఈ నెల 18న అర్ధరాత్రి ముసుగు వేసుకున్న ముగ్గురు దొంగలు గోడ దూకి తాళాలు పగలగొట్టడం సీసీ కెమెరాలో రికార్డ్ అయిందని, సుమారు 12 తులాల బంగారం, 35 తులాల వెండి, 40 వేల నగదు అపహరణకు గురైనట్లు బాధితులు తెలిపారు. బాధితులు గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వీరయ్య తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
28-06-2024


# మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం

**రూ.19,500లు అమలు చేయాలి**

**లేనిపక్షంలో సమ్మె నోటీసు ఇస్తాం**

**బిఎల్ టియు రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ హెచ్చరిక**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లో విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు 2021 గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రకటించిన 30% పీఆర్సీ ప్రకారం జీవో నెంబర్ 60 ను అనుసరించి వాటర్ సప్లయ్, గార్డెన్స్, స్ట్రీట్ లైట్స్, శానిటేషన్ జువాన్లకు కనీస వేతనం రూ.19,500లు అమలు చేయని పక్షంలో సమ్మె నోటీసు ఇస్తామని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కార్మిక శాఖ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి దండి వెంకట్ మాట్లాడుతూ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీవో నెంబర్ 60ను అమలు చేయకుండా మున్సిపల్ కార్పొరేషన్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు శ్రమ దోపిడికి పాల్పడున్నదని విమర్శించారు. ఈ విషయాన్ని అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు నుంచి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, జిల్లా కలెక్టర్, కార్మిక శాఖ అధికారి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయినా సరే ఇంతవరకు సంబంధిత అధికారుల నుండి ఎలాంటి సమాధానం రానందున జిల్లా కార్మిక శాఖ అధికారి కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విషయంలో కార్మిక శాఖ అధికారి కార్మికులకు కనీస వేతనం రూ.19,500లు అమలు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో సమ్మె నోటీసు ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మేకల రాజేందర్, వాటర్ సప్లయ్, గార్డెన్స్, స్ట్రీట్ లైట్స్ కార్మిక సంఘం అధ్యక్షుడు రాహుల్, కార్యదర్శి ఎ. హరీష్, జిల్లా ఉపాధ్యక్షులు జి. యాదయ్య, శ్రీశైలం, వసంత్, మురళి, గోపాల్, రాజేశ్వర్, కె. సహాదేవ్, కె. సతీష్, శివలింగం అన్ని జోన్ లు, ఫిల్టర్ బెడ్స్ నుంచి కార్మికులు పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించేలా చర్యలు తీసుకోవాలి

**ఏరియా జిఎం ఏ మనోహర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ఏరియాలో అన్ని గనులు, ఓసిపి లలో రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఏరియా జిఎం ఏ మనోహర్ సూచించారు. గురువారం ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏరియాలోని అన్ని గనుల ఏజెంట్లు, మేనేజర్లు, రక్షణ అధికారులు, రక్షణ విభాగం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గనులలో, ఓసిపి లలో తీసుకోవాల్సిన రక్షణ జాగ్రత్తలు గురించి ఏజెంట్లతో, గనుల మేజర్లతో, రక్షణ అధికారులతో, రక్షణ విభాగం సిబ్బందితో చర్చించి, తగిన సలహాలు సూచనలు తెలియజేశారు. గనులలో, ఓసీపీ లలో రక్షణ విషయంలో జాగ్రత్తల గురించి క్లుప్తంగా మాట్లాడుతూ, వాటి గురించి వివరించారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘుకుమార్, ఏరియా రక్షణ అధికారి రవీందర్, ఏజెంట్లు, గనుల మేనేజర్లు, రక్షణ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పోచారంను కలిసిన లైట్ మోటార్ వెహికల్ యూనియన్ సభ్యులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని పీఎస్ఆర్ లైట్ మోటార్ వెహికల్ యూనియన్ సభ్యులు గురువారం హైదరాబాద్‌లోని మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ లైట్ మోటార్ వెహికల్ యూనియన మల్లికార్జున్,జహంగీర్,యూ నోస్,యూనియన్ సభ్యులు, ,పాల్గొన్నారు.

## సికిల్ సెల్ అనీమియా పై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలి

చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త



చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో సికిల్ సెల్ అనిమీయాపై మండల వైద్యాధికారి డాక్టర్ కనకం తనూజా, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం మండల పరిధిలోని అన్నారం తండా ట్రైబల్ వెల్ఫేర్ స్కూలు, చంద్రుగొండ లోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల, సెయింట్ జోసెఫ్ పాఠశాలల విద్యార్థులకు మండల వైద్యాధికారి డాక్టర్ కనకం తనూజా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సికిల్ సెల్ అనీమియా పై ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు, ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేయడం వల్ల ఒక్కొక్కసారి ప్రాణాంతకం కావచ్చు అన్నారు. మానవ శరీరంలో గుండ్రంగా ఉండే ఎర్ర రక్త కణాలు సికిల్ సెల్ ఎనీమియా వల్ల కొడవలి ఆకారంలో మారి రోగికి అతినీరసం, రక్తహీనత, బాధాకరమైన ఎపిసోడ్లు నొప్పి, శరీర ఇన్ఫెక్షన్లు, దృష్టి సమస్యలు, చేతులు- కాళ్లవాపు, నీరు చేరడం వంటి లక్షణాలు కనిపిస్తాయని, వీటిని గుర్తించిన వెంటనే వైద్యులను సంప్రదించి సూచనలు సలహాలు మేరకు ఔషధాలను వినియోగించాలన్నారు. సికిల్ సెల్ అనిమియా అవగాహన కార్యక్రమాలు మండలంలో జులై 3 వరకు కొనసాగుతాయని, ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా పరీక్షలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఇమామ్, శ్రీనివాస్, లక్ష్మి, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలపై భూ కబ్జాదారుల గుండా గిరి



**సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

చెన్నూరు మండలం బాబురావుపేట ప్రాంతంలో చెన్నూరు చుట్టుపక్కల గ్రామాల పేద ప్రజలు గుడిసెలు వేసుకోగా, గురువారం కొంతమంది భూకబ్జాదారులు వాటిని తొలగించడంతోపాటు, పేదలపై దాడి చేశారని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి ఆరోపించారు. వెంటనే ఆయన ఈ సంఘటన స్థలానికి చేరుకొని, కూల్చి వేసిన గుడిసెలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం కాలంగా పేదలు ఆ ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని, నేడు ప్రభుత్వ భూమిని కబ్జాలు చేసుకొని, అక్రమంగా దొంగ పట్టాలు చేసుకున్న కొంతమంది భూకబ్జాదారులు 300 మంది కిరాయి గుండాలను తీసుకువచ్చి, పొక్రెన్లు, ట్రాక్టర్ లతో పేదల గుడిసెలను నిర్దాక్షిణ్యంగా కూల్చి వేశారని ఆరోపించారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటే అధికారులు స్పందించేది పోయి, భూకబ్జాదారులు దాడులు చేయడం ఏంటని, నియోజకవర్గంలో భూకబ్జాదారుల రాజ్యం నడుస్తుందని విమర్శించారు. గత ప్రభుత్వంలో పేదలకు ఇండ్లు రాలేదని, ఈ ప్రభుత్వం లోనైనా తమ బాధలు తీరుతాయని ఆశించిన పేదలకు నిరాశ మిగిలిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ దారిలోనే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి పేదల పట్ల నిజమైన ప్రేమ,గౌరవం ఉంటే వెంటనే గుడిసెలు వేసుకున్న పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదల పై దాడి చేసిన కబ్జా దారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి,వారిని అరెస్టు చేయాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఈ విషయంపై జోక్యం చేసుకొని,పేదలకు న్యాయం చేయాలని కోరారు. గుడిసెలు కూల్చివేత, పేదలపై జరిగిన దాడిని ఖండిస్తూ,జూన్ 28న సిపిఎం రాష్ట్ర బృందం జిల్లాకు రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు దాసరి రాజేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు బొడెంకి చందు,నాయకులు బ్రహ్మయ్య, కావిరి రవి, అనిల్, సిడం సమ్మక్క, ఉమారాణి, రేణుక,రాజేశ్వరి, భూదేవి, సరిత, రమాదేవి, నాగజ్యోతి, శ్రీనివాస్, కృష్ణ, ఎల్లక్క పాల్గొన్నారు.

## బిచ్కుంద సిఐ నరేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ



టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద

వాహనాల తనిఖీల్లో భాగంగా బిచ్కుంద మండల కేంద్రంలో సీఐ నరేష్ ఆధ్వర్యంలో, బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు .నంబరు ప్లేట్లు లేనివి, ఆర్ సి బుక్ లేనిది 20 బండ్లని పట్టుకుని పోలీస్ స్టేషన్ కి తరలించారు. అనంతరం సీఐ నరేష్ మాట్లాడుతూ ఆర్ సి బుక్, వాహనాలకి ముందు వెనకాల నంబర్ ప్లేట్లు తప్పనిసరి అని, డ్రైవింగ్ లైసెన్స్ దగ్గర పెట్టుకోవాలని, 18 సంవత్సరాల లోపు చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వద్దని ఒకవేళ వారు పట్టుబడితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని బిచ్కుంద సీఐ నరేష్ తెలిపారు

# ఎరువుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



గురువారం చిలిపిచేడు మండలంలో అగ్రో రైతు సేవా కేంద్రం ఎరువుల దుకాణాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్ను మరియు గోదాంలోని ఎరువుల నిలువలను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నావని ఎలాంటి కొరత లేదని తెలిపారు. జిల్లావ్యాప్తంగా యూరియా 10168 మెట్రిక్ టన్నులు, డి ఏ పి 704 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 4417 మెట్రిక్ టన్నులు, పొటాష్ 373 మెట్రిక్ టన్నులు, సూపర్ ఫాస్ఫేట్ 285 మెట్రిక్ టన్నులు అన్నీ కలిపి 15947 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు అగ్రో రైతుసేవా కేంద్రాలు డిసిఎంఎస్ కేంద్రాలు మరియు ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు అందరు డీలర్లు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలని ఎరువుల నియంత్రణ చట్టం 1985 నియమ నిబంధనలు పాటిస్తూ, పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు. ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు, అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల కొరత లేకుండా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ గోవింద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లాజి కలెక్టర్ రాహుల్ రాజ్**



టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్రాహుల్ రాజ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం చిల్పిచేడు మండల తాసిల్దార్ కార్యాలయాన్ని తహసీల్దారుతో ధరణి దరఖాస్తుల పరిష్కరణ పురోగతిని కలెక్టర్ పరిశీలించి పరిష్కరించేందుకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వారం రోజుల్లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. ఆ మేరకు మండల తహసిల్దార్లు రోజువారీగా విభజించుకొని పరిష్కారం చేయాలని ఆదేశించారు. అదనపు సమయం కేటాయించి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముసాదిక్ డిప్యూటీ తాసిల్దార్ సింధుజ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అపెక్స్ సమావేశంలో పాల్గొన్న బిఎంఎస్ నేత లక్ష్మారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

దేశ వ్యాప్త బొగ్గు గని కార్మికుల సమస్యల పరిష్కారానికి కోలిండియా యాజమాన్యం కలకత్తాలో గురువారం నిర్వహించిన అపెక్స్ జెసిసి సమావేశంలో కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్య ప్రతినిధులు, ఏఐటియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్ కార్మిక సంఘాల నాయకులతోపాటు బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి హాజరై, సమావేశం దృష్టికి పలు అంశాలను తీసుకువెళ్లారని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమావేశంలో బిఎంఎస్ ప్రస్తావించిన అంశాలను వివరించారు. ఎన్ఇసి లో మూసివేసిన మరో గనిని త్వరలో తెరవాలిని, గౌహతిలో ప్రస్తుతం ఉన్న భవనాన్ని పునరుద్ధరించి, శిక్షణా సంస్థగా అభివృద్ధి చేయాలన్నారు. ప్రమాదాలను నివారించడానికి మైనింగ్ ప్రాంతంలో భద్రతా చర్యలు ఖచ్చితంగా అమలు చేయాలని, గనుల్లో బోర్డర్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ఓసిఎం లలో తేలికపాటి, భారీ వాహనాలకు వేర్వేరుగా రోడ్లు వేయాలని తెలిపారు. కంపెనీ యంత్రాల మరమ్మత్తు నిర్వహణపై దృష్టి పెట్టాలని, సేకరించిన భూమిలో ఎక్కువ భాగాన్ని డిపార్ట్‌మెంటల్ కార్మికుల ఉత్పత్తికి ఉపయోగించాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు, వార్షిక పిఎల్ఆర్ బోనస్, బయోమెట్రిక్ హాజరు, కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలు, సామాజిక భద్రత మొదలైనవి కల్పించాలని తెలిపారు. కోలిండియా అన్ని అనుబంధ కంపెనీలలో బహుళ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మించాలని, రెఫరల్ ఆసుపత్రులలో క్యాష్ లెస్ ట్రీట్మెంట్ సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని కంపెనీలలో సభ్యత్వ వెరిఫికేషన్, పారిశ్రామిక సంబంధాలు మొదలైన వాటి ఏకరూప వ్యవస్థను చేయాలని తెలిపారు. పర్యవేక్షక సిబ్బంది పదోన్నతికి సంబంధించిన విధానాన్ని ఏరియా స్థాయిలో కాకుండా కంపెనీ స్థాయిలో అభివృద్ధి చేయాలన్నారు. కరోనా సమయంలో మూసివేయబడిన అన్ని పాత హాలిడే హోమ్‌లను పునరుద్ధరించాలని, అదేవిధంగా అయోధ్య, వారణాసి,తిరుపతి, కన్యాకుమారి మొదలైన ధార్మిక ప్రదేశాలలో కొత్త హాలిడే హోమ్‌లను తెరవాలని తెలిపారు.

## హైదరాబాద్ న్యూఢిల్లీ మధ్య 78 రైళ్ళు రద్దు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దక్షిణమధ్య రైల్వే హైదరాబాద్- న్యూఢిల్లీ మధ్య పలు రైళ్లను రద్దు చేసింది. ఈ రెండు నగరాల మధ్య మొత్తం 78 రైళ్ల రాకపోకలను రద్దు చేసింది. మ రో 36 రైళ్లను దారి మళ్లిస్తోంది. జూన్ 27 నుంచి జూలై 7 వరకు ఈ రైళ్ల రాకపోకల రద్దు కొనసాగుతుంది. కాజీపేట, బలార్షా సెక్షన్ల మధ్య మూడో లైన్ నిర్మాణం జరుగుతుండటంతో రైళ్లను రద్దు చేసింది. సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ఆసిఫాబాద్, రెచ్ని స్టేషన్ల మధ్య కొత్తగా మూడో రైల్వే లైన్ నిర్మాణ పనులు జరుగుతుండటంతో ఈ రైళ్ల రద్దు, దారి మళ్లింపు కొన సాగుతుందని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. ఈ రూట్ లో రైల్వే నెట్ వర్క్ సామర్థ్యం పెంచడం వంటి మౌలిక సదుపాయాల ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.

## కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రజలకు జనాభా నియంత్రణ కోసం తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులను వివరించాలని జిల్లా మాత శిశు ఆరోగ్య అధికారిని డాక్టర్ నీరజ సూచించారు. జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పట్టణంలోని దీపక్ నగర్ ఏఎన్ఎమ్ లకు, సూపర్వైజర్లకు అవగాహన సదస్సు నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మాత శిశు సంరక్షణ అంశంలో డిజిటల్ యాప్ లో సరైన విధానంలో ఎంట్రీ చేయాలని, ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని సూచించారు. గర్భవతులకు సంబంధించిన అన్ని అంశాలను యాప్లో పొందుపరచాలని, వైద్య పరీక్షలు నిర్వహించే సమయంలో, ఏవైనా తీవ్రమైన సమస్యలు గుర్తించిన వెంటనే వారిని ఎంట్రీ చేసి, ప్రత్యేక సంరక్షణ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ మానస, సిహెచ్ఓ కే గంగాధర్, హెల్త్ సూపర్వైజర్ విజయ, ఎంఎల్హెచ్పి లు, స్టాఫ్ నర్స్ రేవతి, ఫార్మసిస్ట్ స్రవంతి, ఏఎన్ఎం లు, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అసభ్యకర పదజాలంతో దూషించిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి



సివిల్ పంచాయతీలో సిరికొండ ఎస్సై పై పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అసభ్యకర పదజాలంతో దూషించిన సిరికొండ ఎస్సై పై చర్యలు తీసుకోవాలని బాధితుడు సాయికృష్ణ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. సివిల్ (భూ తగాదా) విషయంలో సిరికొండ ఎస్ ఐ పై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ కు ఫిర్యాదు చేసినట్లు సాయిరి కృష్ణ తెలిపారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్ లో సీపీ కల్మేశ్వర్ కు ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. సిరికొండ మండలం తాళ్లరామడుగు గ్రామానికి చెందిన మా తల్లిదండ్రులకు ఇద్దరం కుమారులం అని, మా ఇద్దరి అన్నదమ్ముల మధ్య భూమి విషయంలో గొడవలు జరగడంతో గ్రామంలోని కుల సంఘం పెద్దమనుషుల దృష్టికి తీసుకెళ్లామని, దీంతో పెద్దలు వీరిద్దరి మధ్య ఒక ఒప్పందం చేసినారని అన్నారు. తమ ఉమ్మడి ఆస్తి భూమిపై లోన్ 5.84 వేలు ఉన్నందున ఆ లోన్ మొత్తం నుంచి 1,10,000 తన సోదరుడు సాయిరి ప్రశాంత్ కట్టాలని మిగతా మొత్తం 4,74,000 తనను సాయిరి కృష్ణను చెల్లించాలని గ్రామ పెద్దలు చెప్పినారని వివరించారు. వారు చెల్లించిన డబ్బులను బట్టి ఉమ్మడి భూమిలో అంతే వాట రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పెద్ద మనుషులు ఒప్పందం చేయగా డబ్బులు చెల్లించిన తర్వాత మా తమ్ముడు రిజిస్ట్రేషన్ చేయనివ్వడం లేదని, మా తల్లిని రిజిస్ట్రేషన్ కోసం పంపించడం లేదని ఆరోపించారు. దీంతో సంఘం గ్రామపెద్దలు రెండోసారి పంచాయతీ నిర్వహించగా ఎవరి వాటా భూమిని వారికి సర్వే నంబర్లతో ఇద్దరు అన్నదమ్ములకు పంపకాలు చేసి జూన్ 25 రోజున ఎవరి వాటా ఆస్తిని వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పగా అందుకు నా వాట ఆస్తి రిజిస్ట్రేషన్ కొరకు స్లాట్ బుక్ చేసి 25 వేల రూపాయలు తన సొంత డబ్బులు ఖర్చు చేసినారన్నారు. అయినప్పటికీ మా తమ్ముడు మా తల్లిని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి రానివ్వకుండా చేస్తూ 3 గంటల సమయంలో ఫోన్లో సంప్రదించగా మేము రామని బదులిచ్చారని అన్నారు. అంతేకాకుండా తన పేరు మీద ఉన్న భూమిలో దౌర్జన్యంగా మొక్కజొన్న (మక్క పంట) వేయడం జరిగిందని నేను అడిగినందుకు నాపై మా తమ్ముడు దౌర్జన్యం చేయడమే కాకుండా సిరికొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినాడని తెలిపారు. దీంతో పోలీసులు తనను పోలీస్ స్టేషన్ కు పిలవగా అక్కడికి వెళ్లిన తనపై సిరికొండ ఎస్ ఐ ఎలాంటి విచారణ చేపట్టకుండా కాలర్ పట్టుకుని, అసభ్యకర పదజాలంతో దూషిస్తూ చెంపపై కొట్టినాడని, నన్ను లోపలి గదిలో గోడకు బాదినాడని ఆరోపించారు. నా ఎడమ మోచేతికి గట్టిగా దెబ్బ తగిలిందని, అంతేకాకుండా తన మొబైల్ ఫోన్ బలవంతంగా లాక్కొని ఈరోజు వరకు ఇవ్వలేదని అన్నారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 10:30 వరకు పోలీస్ స్టేషన్ లోనే ఉంచుకున్నాడని, బీపీ, షుగర్ ఉందని చెప్పినా వినకుండా కనీసం టాబ్లెట్లు అయినా తెచ్చుకొనివ్వండి అని ప్రాధేయపడినప్పటికీ అనుమతించలేదని విలపించారు. మా ఉమ్మడి వ్యవసాయ భూమి సంఘ సభ్యులు సమక్షంలో మాట్లాడుకుంటున్నామని చెప్పినప్పాటికి ఎస్ఐ వినకుండా సివిల్ తగదాలో తలదూర్చి మా తమ్ముడి వద్ద డబ్బులు తీసుకుని అతనికి లాభం చేకూర్చే విధంగా బూతు మాటలు తిడుతూ నాపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. ఈ విషయంలో చెప్పినట్టు వినకుంటే నాపై కేసులు పెట్టి జైలుకు పంపుతానని బెదిరిస్తున్నారని, మా తమ్ముడు, నా భార్యను బెదిరిస్తూ నీ భర్త మేము చెప్పినట్టు వినకుంటే చంపేస్తామని బెదిరించారని అన్నారు. సివిల్ పంచాయతీలో తలదుర్చిన ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. తన కుటుంబ సమస్యను పరిష్కరించడంతోపాటు అసభ్యకర పదజాలంతో దూషించిన ఎస్సై పై చర్యలు తీసుకోవాలని బాధితుడు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాసామర్థ్యాలు మెరుగుపడాలి



అధికారులను ఆదేశించి నా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

గురువారం చిల్పిచేడు జిల్లా పరిషత్ పాఠశాల అంగన్వాడి కేంద్రం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు కలెక్టర్ చిల్పిచెడు జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు పిల్లలు చదువులో వెనుకబడినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తించారు. వెంటనే ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ సబ్జెక్టుల వారీగా బోధన నైపుణ్యాలు మెరుగుపడాలని తద్వారా పిల్లలకు ఉత్తమ ఫలితాలు ఉంటాయని చెప్పారు ఒక నెల గడువులోపు బోధనా విధానాల్లో మార్పు రావాలని మళ్లీ క్షేత్రస్థాయి పర్యటనలు విద్యార్థుల సామర్థ్యాల్లో వ్యత్యాసం కనపడకూడదని ఆదేశించారు.అనంతరం చిల్పిచెడు గ్రామంలోపర్యటించి బడి బయట పిల్లలు ఎవరైనా ఉన్నారా స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి చిన్నపిల్లలకు అందుతున్న పౌష్టికాహారం వివరాలను సంబంధిత అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో మూడు సంవత్సరాలు నిండిన చిన్నపిల్లలను అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజా సంక్షేమం, అభివృద్ధి తోపాటు ప్రధానమైన నిరుద్యోగ సమస్య, ప్రజా అవసరాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతే తెలిపారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి, కేంద్రంలో ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి పై దృష్టి సారించి, ప్రజలు నాయకులపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ప్రధానంగా కావలసిన ఉపాధి, తాగునీరు, ఆహారం, విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలు మొదలైన వాటి పరిస్థితిలను అవగాహన చేసుకుని, ప్రజల మౌలిక అవసరాలు తీర్చేందుకు నడుం కట్టాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చేనాటి నుండి ప్రజలు మౌలిక సదుపాయాల గురించి అడుగుతూనే ఉన్నారని, నేటి వరకు అవి ప్రజలకు అందించకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించాలని డిమాండ్ చేశారు.

## ఎన్నికల సాధన ఉద్యమంలో భాగస్వాములు కావాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణానికి ఎన్నికల సాధనకై జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించూ ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని ఎన్నికల సాధన జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ, పట్టణానికి ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ, పట్టణ ఎన్నికల సాధన జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంగడి బజార్ పద్మశాలి భవనంలో జూన్ 30న రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, మేధావులు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థి,యువజన సంఘాలు అందరు రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై, సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. అందరికీ నేటి నుండే ఆహ్వానాలు అందిస్తామని తెలిపారు. సమావేశంలో పట్టణ మున్సిపాలిటీకి ఎన్నికలు జరగపోవడానికి కారణాలు, ఎన్నికలు జరగాలంటే ఏమి చేయాలనే అంశాలపై క్లుప్తంగా చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు గుడికందుల రమేష్, కస్తూరి శ్రీనాథ్ చారి, మోసినేని అరుణ్ కుమార్, పాలమాకుల భీమ్ సేన్, ఎండి ముజాహిద్, రామంచ తిరుపతి, మూడారపు శేఖర్, బుబత్తుల శ్రీనివాస్, సోనాల్ శర్మ, ఊరు మందమర్రి, ఊరు రామకృష్ణాపూర్, నార్లపూర్ గ్రామాల యువకులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



నేరాలను నియంత్రించేందుకే పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ తెలిపారు. రామగుండం కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి, మంచిర్యాల డిసిపి భాస్కర్ పర్యవేక్షణలో బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ఆధ్వర్యంలో జిల్లాలోని తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని లంబాడీ తండ గ్రామంలో గురువారం పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ మాట్లాడుతూ, ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, సమీపంలో ఎవరైనా కొత్త వ్యక్తులు నివాసం ఉన్న, సంచరించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసలుగా మారి, తమ జీవితాలను పాడు చేసుకోకూడదని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకూడదన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లేదా 100 కాల్ చేయాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని మోసగాళ్ల ఫోన్ కాల్స్, సందేశాలు, వాట్సప్ లింకులు, కాల్స్ ల పట్ల అప్రమత్తంగా ఉండి,స్పందించకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. గ్రామంలో మరింత రక్షణ కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతాపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదల నివారణ, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై అదేవిధంగా వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ, షీ టీం, డయల్ 100 గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు నరేష్, రమేష్, ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పరామర్శించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, మొండా మార్కెట్ అధ్యక్షులు తలసాని శంకర్ యాదవ్ ఇటీవల కన్ను ముశారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు నేడు తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసనికి వెళ్లి తలసాని శ్రీనివాస్ యాదవ్ తో పాటు వారి మాతృమూర్తి లలితా బాయి ఇతర కుటుంబ సభ్యుల ను పరామర్శించి తన ప్రగాడ సంతాపం, సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి కి చెందిన బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## పదవి విరమణ పొందుబోవు అధికారికి సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణిలో ఈ అండ్ ఎం, సిహెచ్పి జిఎం గా కార్పొరేట్ లో విధులు నిర్వహిస్తూ జూన్ 30న పదవి విరమణ పొందబోతున్న కార్పొరేట్ జిఎం సిహెచ్ నవీన్ కుమార్ ను గురువారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం ఏ మనోహర్, ఏరియా ఉన్నత అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపి, జ్ఞాపికను, పూల మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఏ మనోహర్ కార్పొరేట్ ఈ అండ్ ఎం, సిహెచ్పి జిఎం గా సింగరేణికి నరేష్ కుమార్ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం అక్షరాభ్యాసం, అన్న పాపన్న కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యుడు కోడూరి సాయ గౌడ్ మాట్లాడుతూ.పిల్లల విద్యార్థి దశ అంగన్వాడి ప్రారంభిస్తారని, అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు చదువుతోపాటు ఆటపాటలు నేర్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జయ,శ్యామల,పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు

TIMES OF VARTHA (28-06-24)ff_times of varha main (13-2).qxd 6/28/2024 1:26 AM Page 5




## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని ప్రభుత్వ జెడ్పిఎస్ఎస్(బాలుర) పాఠశాలలో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. అనంతరం సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులంతా బాగా చదువుకొని ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని, ఎవరు చెడు మార్గంలో వెళ్ళవద్దని సూచించారు. అదేవిధంగా ప్రజలకు సేవ చేయాల సంకల్పంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ చేసే సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. అనంతరం సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దిన్ మాట్లాడుతూ, యువత చెడు మార్గంలో వెళ్లకుండా, మంచివైపు ప్రయాణిస్తూ, మంచిగా చదువుకుంటూ, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరిలో సేవాభావం ఉండాలని, తోటి వారికి చేయుతనివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, సభ్యుడు ఎండి జావిద్ పాషా, సుందర్, అజయ్, లోబో, చింటూ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నది కలుషితంపై అధికారుల నిర్లక్ష్యం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో పవిత్ర గోదావరి నది తీరంలో అధికారుల నిర్లక్ష్యంతో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు, జంతువుల కళేబరాలు, పాత బట్టలతో కలుషితమవుతుందని, ప్రజలే నదిని ఇలా అపవిత్రంగా చేస్తున్నారని, గోదావరి నది కలుషితాన్ని చూస్తూ ఊరుకుంటున్న అధికారులు నిర్లక్ష్యం వీడి, వెంటనే స్పందించాలని రాష్ట్రీయ హిందూ పరిషత్ గోరక్షక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు న్యాయవాది కొట్టే నట్టేశ్వర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,పవిత్రమైన గోదావరి నదిలో స్నానమాచరిస్తే పుణ్యం మాట దేవుడెరుగనని ,ప్రజలు రోగాల బారిన పడడం ఖాయమని తెలిపారు. నదిలో స్నానమాచరిస్తే చర్మ సంబంధిత వ్యాధులు తప్పక వస్తాయన్నారు. పవిత్రమైన గోదావరి నది గుర్రపు డెక్కతో పాటు డ్రైనేజీ వాటర్ తో కలుషితమవుతుందని తెలిపారు. గోదావరి నది కలుషితం కాకుండా చేసేందుకు ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వెంటనే గోదావరి నదిని కాలుష్యం కాకుండా రక్షించేందుకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. అదేవిధంగా నది పరివాహక ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలని, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. నది పరిహారక ప్రాంతంలో సమ్మక్క సారక్క జాతర తో పాటు అనేకమైన పండుగలు నిర్వహించుకుంటారని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రాష్ట్రంలో మారిన ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

## నిట్ పేపర్ లీక్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిరసన**

**పాల్గొన్న రాష్ట్ర యువజన కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

నిట్ పరీక్ష పేపర్ లీక్ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బివి శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆధ్వర్యంలో నీట్ పరీక్ష పేపర్ లీక్ అయినందుకు నిరసనగా గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల నిట్ పరీక్ష పేపర్ లీక్ కావడంతో పరీక్ష విధానాల్లో ఉన్న దుర్బలత్వాలను పూర్తిగా గుర్తు చేసిందని తెలిపారు. దీంతో పరీక్షకు సిద్ధమయ్యేందుకు కష్టపడి చదివిన విద్యార్థులను తీవ్ర ఆందోళనకు, అనిశ్చితికి గురిచేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడటం అమోదయోగ్యం కాదని తెలిపారు. పేపర్ లీక్ కు పరీక్ష నిర్వహణకు అప్పగించిన వారు పూర్తి బాధ్యత రాహిత్యమే కారణమని ఆరోపించారు. ఈ సంఘటనపై దోషులను న్యాయస్థానం ముందు నిలబెట్టి, కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ వలన నష్టపోయిన విద్యార్థులు సంఘీభావం తెలుపుతూ, పరీక్షల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పరీక్షలు తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# చెరువును తలపిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

**మురుగునీటి పక్కనే విద్యార్థులకు విద్యాబోధన**

**అంటురోగాలు ప్రభులే అవకాశం ఉందంటూ తల్లిదండ్రుల ఆందోళన**





టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

చిన్నపాటి వర్షానికే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చెరువులు తలపిస్తుంది. దీంతో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు సైతం అంటు రోగాలు ప్రభులే అవకాశం ఉందంటూ ఆందోళన చెందుతున్నారు. చంద్రగొండ మండల కేంద్రము లోని ప్రాథమిక పాఠశాలలో రెండు రోజులుగా కురుస్తున్న చిరుజల్లులకు పాఠశాల ప్రాంగణం మొత్తం మోకాళ్ళ లోతు నీళ్లు నిలవడంతో చిన్నపాటి చెరువును తలపిస్తోంది. పాఠశాల చుట్టూ ఐదు అడుగుల మేర ఎత్తులో ఉండటంతో పాఠశాలలో నీరు ఎటు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది.. గత ప్రభుత్వం పాఠశాలలో నీరు నిల్వ ఉండకుండా ఉపాధి హామీ పథకం కింద రెండు భారీ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసారు. ఇటీవల మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పనులు చేపట్టిన సదర్ కాంట్రాక్టర్లు ఇంకుడు గుంతలను పూడ్చివేయడంతో వర్షపు నీరు ఎటు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో మురికి నీటి పక్కనే విద్యార్థులకు చదువులు చెప్పడంతో తల్లితండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటి వల్ల అంటూ రోగాలు సోకే అవకాశం ఉందని తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపించడానికి భయపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలలో వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులతో గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

### మూత వడిన కచ్చిరెడ్డి గూడ ప్రాథమిక పాఠశాల పున:ప్రారంభం

శంకర్పల్లి మండలంలోని మాసానిగూడ గ్రామపంచాయతీ పరిధిలో గల కచ్చిరెడ్డి గూడ ప్రాథమిక పాఠశాల గత దశాబ్ద కాలంగా విద్యార్థులు లేనందును మూత పడడం జరిగింది. రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జీరో ఎన్రోల్మెంట్ బడులను పూన: ప్రారంభించవలసిందిగా కోరగా రాష్ట్ర, జిల్లా స్థాయి విద్యాధికారుల ఆదేశాల మేరకు మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్,మండల నోడల్ ఆఫీసర్ నరహరి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నర్సింగ్ రావు స్థానిక గ్రామ పెద్దలను కలుపుకొని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల కచ్చిరెడ్డి గూడ బడిని పున: ప్రారంభించడం జరిగింది. విద్యాధికారి సయ్యద్ అక్బర్ మాట్లాడుతూ ఉన్నత స్థాయి అధికారుల సూచనల మేరకు మూత వడినటువంటి కచ్చిరెడ్డి కూడా పాఠశాలను స్థానిక విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని గ్రామస్తుల సహకారంతో ప్రారంభించడం జరిగిందని, విద్యార్థులు ఇక నుంచి ఎవరు కూడ బడికి దూరం కాకుండ,బాడీడు పిల్లలందరూ బడిలో ఉండేందుకుగాను పాఠశాలను తిరిగి ఓపెన్ చేయడం జరిగిందని,ఈ పాఠశాల ప్రధానోపాధ్యా యురాలుగా ధనలక్ష్మి అనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలును నియమించడం జరిగిందని, తల్లిదండ్రులు ఇకనుంచి మీ పిల్లలందరిని క్రమం తప్పకుండ బడికి పంపించాలని, ప్రభుత్వం విద్యార్థులందరికీ ఉచిత పాఠ్య పుస్తకాలు,మధ్యన భోజనం,ఏకరూప దుస్తులు అందించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ శుభ సందర్భంగా గ్రామ పెద్దలు మల్లెపూల శంకరయ్య విద్యార్థులకు పలకలు ,బలపాలు,నోటు పుస్తకాలు, పెన్ను, పెన్సిల్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహమ్మద్ తాహేర్ అలీ మర్పల్లి అశోక్,సి ఆర్ పి రాజశేఖర్, గ్రామస్తులు నర్సింలు,ఆదిల్, జయనందం, మోయిన్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మాక్లూర్ సంతలో ఆకాశాన్నంటిన కూరగాయల ధరలు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ సంతలో కూరగాయలు ధరలు ఆకాషాన్ని అంటాయి. సామాన్యమానవులు కొనలేనంత ధరలు పలుకుతున్నాయి. కూరాగాయలు కొనాలంటే కిలోకు 100 రూపాయాలకు తక్కువలేదు. ఒక దొండకాయ మాత్రమే 60 రూపాయలు పలుకుచున్నది. పచ్చిమిర్చి, టమాట, బీరకాయ, బెండకాయ, ధరలు 100 పైమాటే. అల్లం. వెల్లుల్లి ధరలైతే చెప్పనవసరం లేదు సమాన్యమానవుడు కూరకాయలు కొనాలంటే ఆలోంచవలసివస్తున్నది. నెలముందు 200 రూపాయలు తీసుకోనిసంతకువెలితే, సంచినిండా కురకాయలు వచ్చేవి. ఇప్పుడైతే 500 రూపాయలు తీసుకొని కూరగాయలు కొనపోతే సగం సంచికూడా వచ్చేపరిస్థితి లేదు . వ్యాపారులు ఎప్పుడు తెచ్చేదానికంటే సగమే సంతకు తీసుసుకు వస్తున్నారు. సంతలో రాత్రైన మునుపడికంటే సగమే అమ్మకాలు జరుగుతున్నాయని సంత చిరువ్యాపారులు తెలుపుతున్నారు ఏది ఏమైతేనేమ్ సామాన్యమానవుడికి అందనంత దూరంలో కూరగాయల ధరలు యున్నాయి. ఇప్పుడైతే వర్షాకాలం కావడముతో, కూరకాయల పంట తక్కువమోతంలో అన్నదాత సాగుచేస్తారు కనుక, కొంత మొత్తం వర్షవలన దెబ్బ తింటుంది. దీనివలన సామాణ్యమానవునికి అందనంత దూరం లో యుంటాయి.

## ఆల్విన్ కాలనీ డివిజన్ లో ఉన్న విద్యుత్ సమస్యలను త్వరగా పరిష్కరించండి

**కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలో ఉన్న విద్యుత్ కు సంబంధించిన సమస్యల గురించి మేడ్చల్ జోన్ సీజీఎమ్ కె.సాయిబాబా తో కలిసి ఎల్లమ్మబండ స్లమ్ ప్రాంతాలలో పర్యటించి పాదయాత్ర చేస్తూ విద్యుత్ సమస్యలను ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కొన్ని చోట్ల విద్యుత్ వైర్లు స్తంభాలు మార్చాలని,కొత్త ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు అలాగే పాత ట్రాన్స్ఫార్మర్స్ కు చుట్టూ ఫీనిషింగ్ లేక చాలా ప్రమాదకరంగా ఉన్నాయని కార్పొరేటర్ విద్యుత్ శాఖ అధికారులకు వివరించారు.కొన్నిచోట్ల రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంబాలను ప్రక్కకు జరపవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు కూకట్పల్లి డీఇ చక్రవర్తి, ఏడిఇ ప్రసాద్, భాగ్యనగర్ ఏఈ షాబాజ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, వెంకట్ నాయక్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, అశోక్, శంకర్ గౌడ్, ఫారూఖ్, ఖలీమ్, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

## జులై 1 నుంచి సిమ్ కార్డు కొత్త నిబంధనలు

**హైదరాబాద్:** మొబైల్ ఫోన్ కు సంబంధించిన సిమ్ కార్డు నియమాలు జులై 1 నుంచి మారనున్నాయి. రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలకు విరుగుడుగా కొత్త నియమాలు తెస్తున్నారు. 'సిమ్ స్వాప్' పేరుతో ఇటీవల మోసాలు బాగా పెరిగిపోయాయి. మన ప్రమేయం లేకుండానే మన పేరు మీద మరొకరు సిమ్ కార్డును తీసుకోవడమే 'సిమ్ స్వాపింగ్'. ఇలాంటి మోసాలకు అడ్డకట్ట వేయడానికి 'ట్రాయ్% కీలక నిర్ణయం తీసుకుంది. వినియోగదారుల భద్రతను పెంచుతూ జులై 1 నుంచి సిమ్ కార్డులకు సంబంధించిన నియమాలను మార్చబోతున్నారు. కొత్త నియమం ప్రకారం ఒకవేళ మీ సిమ్ కార్డు పోయినా, పాడైపోయినా వెంటనే సిమ్ తీసుకునే వీలుండదు. కాకపోతే కొత్త సిమ్ కార్డు పొందాలంటే కనీసం 7 రోజులు(వారం) వేచి చూడాల్సిందే. ఏడు రోజుల లాకింగ్ నిబంధనను అమలుచేయబోతున్నారు. ఒక సిమ్ కార్డు పోతే అదే నెంబర్ తో మరో సిమ్ కార్డు యాక్టివేట్ చేయాలంటే కొన్ని రోజులు వేచి ఉండాల్సిందే.

## గైని గంగారాంకు ఘన సన్మానం, స్వాగతం పలికిన వివిధ సంఘాల ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నీటిపారుదల శాఖ నిజామాబాద్ సర్కిల్ ఎస్ఈ కార్యాలయ సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన గైని గంగారామును వివిధ సంఘాల ప్రతినిధులు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఇదివరకు ఎస్సారెస్పీ సర్కిల్ పోచంపాడు కార్యాలయంలో విధులు నిర్వహించిన గైని గంగారంను ఇరిగేషన్, డీఎంహెచ్ఓ, ఎక్సైజ్, జడ్పీ, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్ఆర్ఎస్పి సర్కిల్, బీసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు విజయ్, తెలంగాణ ఏం ఆర్ పి ఎస్ సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాంపల్లి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు, క్రిస్టియన్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వై. ఆర్. డేవిడ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ రావు, జిల్లా నాయకులు శంకర్, బీసీ సంఘం నాయకుడు శంకర్, కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ సంఘాల పక్షాన శాలువాతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉద్యమంలో రాజకీయ జెఏసి జిల్లా కన్వీనర్ గా, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడిగా గైని గంగారం చేసిన కృషిని గుర్తు చేసి, ప్రశంశలు కురిపించారు. ప్రస్తుతం టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షునిగా సేవలందిస్తున్న గైని గంగారం రానున్న రోజుల్లో మరింతగా ఎదగాలని, ఉద్యోగ ధర్మంలో మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. తనపై అభిమానంతో తనను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి గైని గంగారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి....



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓవ్యక్తి మృతి చెందిన ఘటన ఎడపల్లి మండలంలోని అంబెం గ్రామంలో గురు వారం చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అంబెం గ్రామానికి చెందిన (35) సంవత్సరాల రఘుపతి శ్రీనివాస్ అనే వ్యక్తి వారి కులస్తులతో కలసి గ్రామ పోతాయి చెరువులోకి చేపలు పట్టడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు కర్నే (వల)కి తట్టుకొని మృతి చెందాడు. ఆసమయంలో వాల్ల కులస్తులు అందరూ కూడా కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయిందని ఎస్ఐ తెలిపారు.మృతుని భార్య రఘుపతి మమత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ కిఘన స్వాగతం పలికేందుకు

**జనసేన నాయకులు సిద్ధంగా ఉండాలి...**

**ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం 5 ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ నందు జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ కిఘన స్వాగతం పలికేందుకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో భేటీ జరిగినది .ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటి సారీ గా జూన్ 29వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని కొండగట్టు శ్రీ అంజన్న సన్నిధిలో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుటకై విచ్చేస్తున్నారని జనసేన నాయకులు వీర మహిళలు నియోజకవర్గం నుంచి తరలి వెళ్లి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయుట కొరకై ముఖ్య నాయకులకు బాధ్యతలు ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,కాకుమాను లక్ష్మణరావు,వేముల మహేష్ ,కలిగినీడి ప్రసాద్ ,అడబాల షణ్ముఖ ,పులగం సుబ్బు , పసుపులేటి ప్రసాద్ ,ఆకాష్ రెడ్డి , మణికంఠ ,వీర మహిళలు అడబాల లక్ష్మి ,శిరీష తదితరులు పాల్గొన్నారు ...

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
28-06-2024
6

# విజన్ 2050 - తెలంగాణ సర్కార్ మాస్టర్ ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)..

రోడ్లకు అవసరమైన మట్టి సేకరణ కోసం ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల సహజ ప్రవాహాలను గుర్తించి సుమారు 1,000 చెరువులు, సరస్సులు నిర్మించాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. చెరువుల తవ్వకం ద్వారా వచ్చిన మట్టిని రోడ్ల నిర్మాణానికి ఉపయోగిస్తామని అన్నారు. న్యూఢిల్లీలో ల్యూటెన్స్ ఢిల్లీ (కోర్ క్యాపిటల్ ఏరియా)లో ఉన్న మాదిరిగా 7 రోడ్లు కలిసే జంక్షన్లను కూడా ట్రాఫిక్ సిగ్నల్ అవసరం లేకుండా నిర్మించాలన్నది తన ఆలోచనగా చెప్పారు. కొత్తగా విస్తరించే నగరం ప్రణాళికాబద్ధంగా ఉంటుందని అన్నారు. ఇందుకోసం ప్రపంచంలోని అత్యుత్తమ కన్సల్టెన్సీల సేవలను వినియోగించుకోనున్నట్టు చెప్పారు.

## డ్రగ్స్‌తో యువతరం నిర్వీర్యం..

మాదక ద్రవ్యాల విషయంలో తాను కఠిన వైఖరి అవలంబించడానికి కారణం వాటి బారిన పడ్డ కుటుంబాల్లో చోటు చేసుకున్న విషాదాలేనని చెప్పారు. నక్సలిజం, ఉగ్రవాదం కంటే కూడా డ్రగ్స్ అత్యంత ప్రమాదకరమని ఆయన అభిప్రాయపడ్డారు. డ్రగ్స్ తో దేశ భవిష్యత్తుగా ఉండాల్సిన యువతరం పూర్తిగా నిర్వీర్యమైపోతుందని అన్నారు. బంజారాహిల్స్, జూబ్లిహిల్స్, మాదాపూర్ వంటి ఖరీదైన ప్రాంతాల్లో ఉన్న పబ్స్ నుంచి మొదలుపెట్టి, రాష్ట్ర సరిహద్దుల్లో చెక్ పోస్టుల వరకు.. ప్రతిచోటా మాదకద్రవ్యాలపై గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక శిక్షణ పొందిన పోలీసు జాగిలాలను కొత్తగా తీసుకుంటున్నామని తెలిపారు. సహజంగా మత్తులో ఉన్నవారు నేరాలకు పాల్పడుతూ ఉంటారని, అలాంటిది గంజాయి మత్తులో ఎక్కువ నేరాలు జరుగుతున్నాయని సూత్రీకరించారు. నేరాలకు మూల కారణమైన డ్రగ్స్ భరతం పడితే.. శాంతిభద్రతలు పూర్తిగా అదుపులోకి వస్తాయని చెప్పారు.

**కాంగ్రెస్ పనితీరులో తెలంగాణయే భేష్**

తెలంగాణలో అసెంబ్లి ఎన్నికలతో పోల్చితే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పనితీరు ఏ కోణంలో చూసినా మెరుగ్గానే ఉందని చెప్పారు.

# పేకాట స్థావరంపై దాడి

**నగదు,సెలపోన్స్ స్వాదినం.**



**టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్**

మాక్లూర్ మండల కొత్తపల్లి గ్రామ శివారులో,పేకాట స్థావరం పై దాడి చేసిన సంఘటన వెలుగు చూసింది. మాక్లూర్ ఎస్ఐ సుదీర్ రావు తెలిపిన ప్రకారం వివరాలు ఇలాయున్నాయి. సమ్మదగిన సమాచారం మేరకు మాక్లూర్ మండల కొత్తపల్లి గ్రామశివారులో,పేకాట ఆడుతున్న స్థావరం పై మాక్లూర్ ఎస్ ఐ,సుదీర్ రావు టాస్క్ ఫోర్స్ అధికారులు కలిసి దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురు పేకాటారాయుళ్లను అరెస్ట్ చేసి,5 సెల్ ఫోన్లను సీల్ చేసి,10,350 రూపాయలు స్వాదినపరుచుకున్నామని తెలిపారు. కార్యక్రమములో మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు,టాస్క్ ఫోర్స్ సిఐ అంజయ్య,లక్ష్మన్, రాములు,రాజేశ్వర్, గజేందర్,అనీల్, నర్సన్న, సుధాకర్, పాల్గొన్నారు.

# వలస కార్మికులు లేబర్స్ కార్డ్స్ పొందవచ్చు



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్ బి నగర్ ప్రతినిధి:**

గురువారం తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ లేబర్ బోర్డ్ సెక్రటరీ గంగాధర్ ను కలిసి పలు కార్మిక సమస్యల గురించి వినతి పత్రం అందజేశారు. ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ ,ఒరిస్సా, బీహార్ ల నుండి వచ్చిన వలస కార్మికులకు లేబర్ కార్డుల జారీ చేయాలని కోరగా ఈ విషయమై లేబర్ బోర్డ్ సెక్రటరీ గారు సానుకూలంగా స్పందించి ఏ రాష్ట్రం వారైనా వారి సొంత గుర్తింపు ఆధార్ కార్డులతో లేబర్ కార్డులను పొందవచ్చు అని అన్నారు. పెండింగ్ లోఉన్న క్లెయిమ్స్ ను బాధితులకు అందే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు బ్యాగరి అనంతయ్య గారు ఉపాధ్యక్షులు నల్ల నర్సింగ్ రావు జాయింట్ సెక్రటరీలు పగడాలదేవయ్య , పంగా కిషన్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు, గార సతీష్, పప్పుల లక్ష్మీనారాయణ, కార్య వర్గ సభ్యులు బుచ్చయ్య, కృపారావు తదితరులు పాల్గోన్నారు

# నీట్ నిర్వహణ నిర్వాకంపై ఎన్ఎస్‌యు నిరసన




న్యూఢిల్లీ : నీట్ యుజి, యుజిసి నెట్ పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగినందుకు నిరసనగా కాంగ్రెస్ విద్యార్థి విభాగమైన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యుఐ) సభ్యులు గురువారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) ప్రధాన కార్యాలయం లోకి దూసుకుని చొరబడ్డారు. ఢిల్లీలోని ఓఖ్లాలో ఎన్‌టిఎ ప్రధాన కార్యాలయం ఉంది. నిరసనకు సంకేతంగా కార్యాలయం తలుపులకు తాళం వేశారు. ఎన్ఎస్‌యుఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి నేతృత్వంలో ఈ నిరసన సాగింది. ఎన్‌టిఎను మూసివేయాలని నినాదాలు చేశారు. పోలీస్‌లు అక్కడకు వెళ్లి పరిస్థితిని అదుపు లోకి తీసుకురాడానికి ప్రయత్నించారు. విద్యార్థులు నిరసన తెలుపుతుండగా ఎన్‌టిఎ కార్యాలయం లోపలి నుంచి తలుపులను సంబంధిత అధికారులు మూసివేశారు. ఎన్‌టిఎ అసమర్థత, నిర్లక్షం కారణంగా దేశంలోని మొత్తం విద్యార్థులు అనేక దురవస్థకు గురవుతున్నారని, తరచుగా పరీక్షలు వాయిదా వేయడం, పేపర్ లీకులు ఇవన్నీ నిర్వహణలోని వైఫల్యాలని చౌదరి ధ్వజమెత్తారు. ఇవన్నీ విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యక్ష దాడిగా చౌదరి వ్యాఖ్యానించారు. ఈ కారణాల దృష్ట్యా ఎన్‌టిఎను నిషేధించాలని, దానికి బదులుగా అత్యంత విశ్వసనీయమైన పారదర్శకమైన వ్యవస్థను ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ నెరవేర్చకుంటే రేపటి నుంచి దేశం మొత్తం మీద ఉన్న ఎన్‌టిఎ కార్యాలయాలను మూసివేస్తామని హెచ్చరించారు.

# 2 లక్షల రుణమాఫీ చేసి చూపిస్తాం

(మొదటి పేజీ తరువాయి)..

నీరు, బొగ్గు అందుబాటులో ఉన్నందున రామగుండంలో సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం, త్వరలోనే శుభవార్త వింటారని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్తగూడెంలో ఐటీ హబ్ నిర్మాణానికి కావలసిన స్థలం ఏర్పాటు చేసేందుకు సింగరేణి యాజమాన్యంతో చర్చిస్తానని, టైర్ టు సిటీ, పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం అభివృద్ధికి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో మాట్లాడి ఐటి హబ్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలకులు సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.9000 కోట్లు ఖర్చు చేసి ఒక ఎకరాకు కూడా నీరు ఇవ్వలేకపోయారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల వివరాలన్నిటిని తెప్పించుకున్నాం, ఆరు నెలల్లో పూర్తి చేయగలిగేవి ఏంటి, ఏడాదిలో, మూడు సంవత్సరాల కాలంలో, ఐదు సంవత్సరాల కాలంలో పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే అవకాశం ఉన్న అన్ని ప్రాజెక్టులను గుర్తించామని తెలిపారు. వీటినీ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసి సాగునీరందిస్తాం, త్వరలోనే సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీటిని పారిస్తామన్నారు. రూ.70 కోట్లతో వైరా ప్రాజెక్టుకు లింకు కెనాల్ ను అనుసంధానం చేస్తున్నట్టు వివరించారు.

# నిరుద్యోగులకు మద్దతుగా కదం తొక్కుతాం..

(మొదటి పేజీ తరువాయి)..

నాడు భట్టి విక్రమార్క చెప్పిన మాటను ఇప్పుడు నిలుపుకోవాలి. దీని వల్ల ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తే అవకాశం లేదు. గ్రూప్స్ కోసం ప్రిపేర్ కావడానికి అభ్యర్థులకు సమయం దొరికేలా పరీక్షలు నిర్వహించాలి. నిరుద్యోగులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తది. కదం తొక్కుతాం.. నిరుద్యోగులే కథా నాయకులై ఈ ప్రభుత్వంపై తిరగబడే రోజు వస్తది. నిరుద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# అల్లాపూర్ డివిజన్‌లో వీలైనంత త్వరగా డ్రైనేజీ పనులను పూర్తి చేయాలి

**గత ప్రభుత్వంలో వాడుకున్న నీటికి కూడా డబ్బులు కట్టమని ప్రజలను పీడిస్తున్నారు...**

**పేదవారిని ఇబ్బంది పెట్టీ అధికారులు డబ్బులు వసూలు చేస్తే ప్రజా ఉద్యమం చేస్తాం : ఎమ్మెల్యే కృష్ణా రావు**



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ లోని రాజీవ్ గాంధీ నగర్ లో అంతర్గత డ్రైనేజీ పొంగి పొర్లుతుంది అన్న విషయం తెలుసుకొన్నకూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులతో కలిసి డ్రైనేజీ పొంగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే మాట్లాడుతూ ఈ విధంగా డ్రైనేజీ పొంగుతుంటే డ్రైనేజీ నీళ్లు ఇండ్ల లోకి చేరుతుంది, దీని వలన ప్రజలు అనారోగ్య సమస్యలకు గురౌతారు, కావున వీలైనంత త్వరగా డ్రైనేజీ పనులను పూర్తి చేయాలి అని, 20 వేల లీటర్ల మంచినీళ్ళ వాడుకోవడం కోసం గత ప్రభుత్వం జిఓ జారీ చేసింది. అయినా వాటర్ వర్క్స్ అధికారులు గత ప్రభుత్వంలో వాడుకున్న నీటికి కూడా డబ్బులు కట్టమని ప్రజలను పిడిస్తున్నారు. ఈ విధంగా ప్రజలను ఇబ్బందులు పెట్టీ డబ్బులు తీసుకొవడం మంచి పద్దతి కాదు అని, పేదవారిని ఇబ్బంది పెట్టీ అధికారులు డబ్బులు వసూలు చేస్తే ప్రజా ఉద్యమం చేస్తాం అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, వీరా రెడ్డి, సయ్యద్ రియాజ్, రమేష్ , ముత్యాల దుర్గ మరియు జి.హెచ్.యం.సి. అధికారులు డి.ఈ.ఆనంద్, ఎ.ఈ.రంజిత్, జలమండలి అధికారులు విలయం ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు..

# బిఆర్ఎస్ పార్టీ పాలనలో అనేక స్కాంలు: ఎంఎల్ఏ వేముల వీరేశం

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**



రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ పాలనలో అనేక స్కాంలు జరిగాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆరోపించారు. అవినీతిపై విచారణ కమిషన్‌లను వేయగానే పోరాడే తత్వం ఉన్న మాజీ సిఎం కెసిఆర్ దొడ్డిదారిని ఎందుకు వెతుక్కుంటున్నారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి వేముల వీరేశం కాంగ్రెస్ ఎల్పీలో మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ కొనుగోళ్లలో ఎలాంటి అక్రమాలు, అవినీతి జరగలేదని, అవసరమైతే జ్యుడీషియల్ విచారణ చేసుకోవాలని నాడు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారని వేముల గుర్తు చేశారు. కెసిఆర్ డైరెక్షన్‌లో మాట్లాడిన జగదీశ్ రెడ్డి నేడు ఆ ఇద్దరు విచారణకు హాజరు కాకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కెసిఆర్ చెప్పకుండానే జ్యుడీషయల్ విచారణ కోరారా అని జగదీశ్ రెడ్డిని వేముల వీరేశం ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అంధకారంలో నెట్టి ప్రయత్నం చేసిందని వేముల విమర్శించారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికి 2014లో ఎంత ఆస్తి ఉంది, మంత్రి అయ్యాక ఎంత ఆస్తి ఉందని ఆయన ప్రశ్నించారు. ఆస్తులపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ జగదీశ్ రెడ్డికి వేముల సవాల్ విసిరారు. అసత్యాలు మాట్లాడితే అవి నిజమైపోవన్నారు. రెండు రోజులుగా జగదీశ్ రెడ్డి అసత్యాలు మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. జగదీశ్ రెడ్డి అవినీతికి పాల్పడకపోతే తనతో కలిసి బహిరంగ చర్చకు రావాలని వేముల వీరేశం సవాల్ చేశారు.

# మోడ్రన్ డంపింగ్ యార్డును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్..

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**






ఎడపల్లి మండల కేంద్రంలో రూర్బన్ పథకంలో నిర్మించిన మోడ్రన్ డంపింగ్ యార్డ్ ని స్థానిక సంస్థల జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ గురువారం పరిశీలించారు. నిర్వహణ లేకపోవడంతో గత కొంత కాలంగా నిరుప యోగంగా వున్న ఈడంపింగ్ యార్డు నిర్వహణకు ఎవరూ ముందుకు రాక పోవడంతో గ్రామ సంఘం ఆద్వర్యంలో దీనిని నిర్వహించాలని ఆదేశించారు. గ్రామంలో సేకరించిన ప్లాస్టిక్ వేస్టేజ్ ను సేకరించి ఈడంపింగ్ మిషన్ లో వేసి ప్లాస్టిక్ దారాన్ని తయారీ చేయాలని మహిళా సమాఖ్య సభ్యులను ఆయన ఆదేశించారు. తయారు చేసిన ప్లాస్టిక్ వేస్టేజ్ ను విక్రయిస్తే ఉపాది పొందవ చ్చునని ఆయన సూచించారు.అలాగే గ్రామంలోని నర్సరీని, కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాయగౌడ్, ఎంపిడిఓ, శంకర్, ఐకేపి ఏపిఎం సాయిలు,ఏపీఓ శ్రీవాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, నాగరాజు,టిఏలు జ్యోతి, జ్యోతి, గ్రామసంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో ఒకరి పేరా..! రికార్డుల్లో మరొకరి పేరా..!!

- రుద్రూర్ గ్రామ పంచాయతీలో అధికారుల పని తీరు...
- నివ్వేరపోయిన ఇంటి యజమాని...
- అధికారులకు పిర్యాదు..





**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

రుద్రూర్ గ్రామ పంచాయతీలో వంజరి మారుతి రావు ఇల్లు నంబర్ 1-82లో గల ఇంటి యజమాని పేరును పంచాయతీ కార్యదర్శి మాయం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు లోనికి వచ్చింది. ఈమధ్యలో ఇంటి యాజమాని వంజరి మారుతి రావు ధ్రువీకరణ పత్రం కోసం రుద్రూర్ గ్రామ పంచాయతీ కి వెళ్లగా ఆఇంటి గల నంబర్ రిజిస్టర్ లో లేదని వంజరి గంగామణి, వంజరి ప్రభాకర్ పేర్లు ఉన్నాయని తెలుసుకొని నివ్వేర పోయారు. వెంటనే పంచాయతీ అధికారులకు పిర్యాదు చేశారు. గత 2021-22 సంవత్సరంలో తన పేరున ఉన్న ఇల్లును తన ప్రమేయం లేకుండా ఇతరుల పేర్లు ఉన్నాయని ఇందుకు పంచాయతీ సెక్రటరీ, ఇతరులు అవినీతికి పాల్పడు తున్నారని పిర్యాదు చేసినారు. ఇదే 2021-22 లోనే రిజిస్టర్ లో వంజరి గంగామణి, ప్రభాకర్ పేర్లు ఉండటం, ఆన్ లైన్ లో తన పేరున వంజరి మారుతి రావు అని ఉందని, ఆన్ లైన్ లో తన పేరు లేకపోతె తన ఇల్లు ను అక్రమంగా స్వాదినం చేసు కోవాలని వంజరి గంగమణి, ప్రభాకర్ ల ప్రయత్నం కు పంచా యతీ కార్యదర్శి సహకరించారని మండల పంచాయతీ అధికా రికి మారుతి రావు పిర్యాదు చేశారు. పంచాయతీ సెక్రటరీ పై తగిన చర్యలు తీసుకోని తనకు న్యాయం చేయాలనీ పంచాయతీ అవినీతి పై చర్యలు చేపట్టాలని కోరారు.